بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 29. 01. 2021 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాలు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి విశిష్టతల ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29. 01. 2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

ఈ రోజు హజ్రత్ ఉస్మాన్ రజి పాల్గొన్న యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను. హజ్రత్ ఉస్మాన్ రజి బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. ఎందుకనగా వారి రజి శ్రీమతి మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే అయినా హజ్రత్ రుఖియా రజి ఆ సమయంలో తీవ్ర అనారోగ్యముతో బాధ పడుచుండెను. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మంచి చెడులు చూసుకోవడం కోసం మదీనాలోనే ఉండమని వారిని ఆదేశించారు. ఆ కారణంగా హుజూర్ (స) వారిని బదర్ యుద్ధంలో పాల్గొన్నవారిలో పరిగణించారు. ఫలితముగా వారికి బదర్ యుద్ధంలో పాల్గొన అనుచరుల వలే వారి రజికు కూడ యుద్ధ సంపదతో పాటు సామాగ్రిలో కూడ బాగాన్ని కేటాయించారు.

హిజ్రి 3వ సంవత్సరము ముహర్రమ్ లేదా సఫర్ మాసంలో ఘత్ఫాన్ యుద్ధం జరిగింది. ఘత్ఫాన్ యుద్ధం కొరకు నజద్ వైపు ప్రయాణించుటకు ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజిను మదీనాకు అమీర్‌గా నియమించారు. ఆ కారణముగా కూడ వారు రజి ఘత్ఫాన్ యుద్ధంలో పాల్గొనలేక పోయారు. ఆ యుద్ధమును గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా తెలిపారు: "ఘత్ఫాన్ వంశానికి చెందిన కొన్ని తెగలు అనగా బనూ సఅబ మరియు బనూ ముహారిబ్ తెగలకు చెందిన కొందరు వ్యక్తులు తమ ప్రఖ్యాత యుద్ధ వీరుడైన దొహ్‌సూర్ బిన్ హారిస్ ప్రోత్సాహం వలన అకస్మికముగా మదీనాపై దాడి చేయుటకు నజద్‌లోని జి అమర్ అనే ప్రాంతంలో ప్రజలను ఏకంచేయడం ప్రారంభించాడు. ఈ విషయం తెలుసుకున్న హుజూర్ (స) వారి దాడులను ఎదుర్కొవడం కోసం తమ 450 మంది అనుచరులతో మదీనా నుండి బయలుదేరారు. ఆపై చాలా వేగంగా ప్రయాణాన్ని కొనసాగిస్తూ జి అమర్ ప్రాంత సమీపంలోకి చేరుకున్నారు. హుజూర్ (స) ఆగమనపు వార్త శత్రువులకు తెలియగానే వెంటనే వారు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి కొండలు, గుట్టలలోకి పారిపోతూ తమను తాము రక్షించుకొనుటకు ప్రయత్నించుకున్నారు. ఫలితముగా ముసల్మానులు జి అమర్ ప్రాంతానికి చేరుకొని చూడగా అక్కడ మైదానం మొత్తం ఖాళిగా కనిపించింది. చివరికి ఏమి చేయలేని పరిస్థితులలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను తిరిగి మదీనాకు బయలు దేరమని ఆదేశించారు.

ఉహద్ యుద్ధం హిజ్రి 3వ సంవత్సరం షవ్వాల్ మాసంలో జరిగింది. హజ్రత్ ఉస్మాన్ ఉహద్ యుద్ధంలో పాల్గొన్నారు. కాని యుద్ధం మధ్యలో అనుచరుల ఒక బృందం అకస్మిక దాడి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడైనారు అనే తప్పుడు వార్త వినడం వలన యుద్ధ మైదానం నుండి అటు ఇటు వెళ్ళిపోయారు. మొత్తానికి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను అమరులైనారు అనే ప్రకటన వినగానే ముసల్మానులలో ఉన్నటు వంటి కొద్దిపాటి ధైర్యం కూడ చతికిలబడిపోయింది. ఫలితముగా ముస్లిం సైనికులు భయంతో చెల్లాచెదురైనారు. ఆ సమయంలో ముసల్మానులు మూడు బృందాలుగా విడిపోయారు. మొదటి బృందమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణవార్త వినగానే యుద్ధ మైదానం నుండి పారిపోయారు. కాని ఈ బృంద సభ్యులు చాలా తక్కువ సంఖ్యలోనే ఉన్నారు. లేదా నిరాశతో చెల్లాచెదురైనారు. వారిలో హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ కూడ ఉన్నారు. కాని పవిత్ర ఖుర్ఆన్ తెల్పినట్లుగా ఆ సమయంలో నెలకొన్న కొన్ని

ప్రత్యేక పరిస్థితులు, మనస్సులో ఉన్నటు వంటి పటిష్టమైన విశ్వాసం, స్వచ్ఛతలను దృష్టియందుంచుకొని అల్లాహ్ తాలా వారిని క్షమించివేశాడు. రెండవ బృంద సభ్యులు ఎవరగా, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడైన వార్తను విని నిరాశ నిసృహలతో యుద్ధ మైదానం నుండి ప్రక్కకు వైదొలగలేదు కాని ఇక యుద్ధం చేయడం వ్యర్థమేనని భావించి, వారు యుద్ధ మైదానం నుండి వేరుగా వెళ్ళి మోకాల్లలో తలలు పెట్టుకొని కూర్చుకొని ఏడ్వసాగారు. మూడవ బృంద సభ్యులేవరనగా, నిరంతరంగా యుద్ధం చేస్తున్న అనుచరుల బృందం. వారిలో కొందరు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల నిలబడి పోరాడుచుండగా మరి కొందరు అసాధారణ రీతిలో తమ ప్రాణాలను కూడ లెక్కచేయకుండా విరోచితముగా పోరాడారు. కాని వారిలో అధికులు యుద్ధ మైదానంలో విడివిడిగానే పోరాడినారు.

మొత్తానికి ఈ యుద్ధంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడైనారనే వార్తను విన్న తరువాత నిరాశ నిసృహలతో హ్రజత్ ఉస్మాన్ యుద్ధ మైదానం నుండి తప్పుకున్నారు. కాని అలాగే నిరాశ నిసృహాలతో ఏమిచేయలేమని కూర్చిండిపోలేదు. అలా కూర్చిండిపోయిన వారిలో హ్రజత్ ఉమర్ ఉన్నట్లుగా పేర్కొనడం జరుగుతుంది. కాని వారి ప్రస్తావనలో ఈ విషయాన్ని తెలియపర్చెదను.

ఇప్పుడు నేను హుదేబియా సంధిని సమయంలో కొనసాగించిన రాయబారపు కార్యక్రమాలు, బైఅత్–ఏ – రిజ్వాన్ వంటి కీలక అంశాలలో హ్రజత్ ఉస్మాన్ ఏలాంటి పాత్రను పోషించారు అనే విషయంను మనకు ఈ క్రింది కథనాలు లభిస్తున్నాయి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఒక దైవ స్వప్నంలో "తాము (స) మరియు తమ అనుచరులు శాంతియుతముగా, తమ తల వెంట్రుకలను కత్తిరింపజేసుకొని, వెంట్రుకలను చిన్నగా కటింగ్ చేయించుకొని బైతుల్లాహ్ ఖాన కాబాలోకి ప్రవేశిస్తున్నట్లు" చూశారు. ఆ దైవ స్వప్నంను ఆధారముగా చేసుకొని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సంవత్సరమే అనగా హిజ్రి 6వ సంవత్సరము, జిల్ ఖాయిదా మాసంలో తమ 1400ల అనుచరులను వెంటబెట్టుకొని ఉమ్రా యాత్ర కొరకు మదీనా నుండి బయలు దేరారు. అలా ప్రయాణిస్తూ హుదేబియా ప్రాంతంలో బస చేశారు. ఖురైష్‌లు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉమ్రా చేయకుండా అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్యలో రాయభారాల పరంపర ప్రారంభమైనది. ఆ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా ప్రజల ఉద్రేకం, ఉద్వేగంను గూర్చి విన్నారు. కావున మక్కాకు చెందిన మరియు మక్కాలో ఉన్నటు వంటి ఖురైష్‌లకు చెందిన ఒక గౌరవనీయ కుటుంబానికి చెందిన ప్రభావశీలుడను తమ వైపు నుండి రాయభారిగా పంపాలని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలోనే హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా అన్‌హు ను రాయభారిగా మక్కాకు పంపించడం జరిగింది.

ఆ సమయంలో ఖురైష్‌ల మధ్య తీవ్ర ఆందోళన ప్రారంభమైనది. దాని ఫలితముగా వారిలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. ఒకటి వర్గం వారు ఏది ఏమైనప్పటికి ముసల్మానులను వెనుకకు తిరిగి పంపించాలని పట్టుబట్టసాగారు. పైగా వారిని ఎదుర్కొవాలనే తమ నిర్ణయంపై పటిష్టముగా ఉండి పోయారు. కాని రెండవ వర్గం వారు మాత్రం ఆ చర్యలు తమ పురాతన సాంప్రధాయానికి విరుద్ధముగా భావిస్తూ భయాందోళనలకు గురి కాసాగారు. అందుకే వారు ఏదో ఒక గౌరవప్రదమైన ఒప్పందానికి సుముఖతను తెలుపసాగారు. కాని తీర్మాణించు వ్యవహారం ఆలస్యమవుచుండెను. మరోవైపు మక్కాకు చెందిన అవిశ్వాసులు అంతటితో ఆగకుండా తమలో ఉన్న ఉద్రేకంతో అంధులుగా మారిపోయి " ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు మదీనాకు దూరంగా, మక్కాకు ఇంత సమీపంలో ఉన్నందున వారిపై కూడ దాడి చేసి సాధ్యమైనంత మేరకు నష్టాన్ని కల్గించెదము" అని తమ ఉద్దేశాన్ని కూడ వ్యక్త పరిచారు. ఆపై వారు 40 నుండి 50 మందితో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసి హుదేబియా వైపు పంపించారు. ఇరు వర్గాల వారు చర్చిస్తున్న సమయంలో ఆ బృందాన్ని పంపుతూ " మీరు ముసల్మానుల గుడారాల చుట్టు ప్రక్కల తిరుగుతూ అవకాశం కోసం ఎదురు చూడండి, అవకాశం లభించగానే ఒక్కసారిగా దాడి చేసి ముసల్మానులకు నష్టాన్ని కల్గించండి అని " అని సూచించారు. అంతేగాకా వారందరు ఆ సమయంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలనే ఉద్దేశంతోనే వచ్చినట్లు తెలుస్తుంది. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ముసల్మానులందరు తెలిగా వ్యవహరించసాగారు. కావున ఖురైష్‌ల పన్నాగం బయటపడింది. ఆ పన్నాగంలో పాల్గొన్న వారందరు పట్టుబడ్డారు.

ఏది ఏమైనప్పటికి మనము ఈ నేపథ్యములో ఈ పరిస్థితులన్నిటిని, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరుసగా సహనము, ధైర్యముతో గొప్పరీతిలో చేసిన శాంతి ప్రయత్నములను చూసినప్పుడు ఈ సహనము, శాంతి ప్రయత్నములకు ధీటుగా ప్రపంచములో ఎలాంటి ఉదాహరణ లభించదు. ఏదో ఒక రకంగా శాంతి వాతావరణము ఏర్పడాలని వారు నిరంతరం కృషి చేసిరి. అనగా ఇదంతా జరిగిన తర్వాత కూడ వారు సల్లం తమ వంతు ప్రయత్నములను వీడలేదు.

మరొకరిని పంపవలెననే నిర్ణయానికి వచ్చిరి. మీరు మక్కాకు వెళ్ళి ముస్లిముల తరపున ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించండని హ(జ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు సూచించారు. అందుకు హ(జ్రత్ ఉమర్ రజి ఇట్లు వేడుకొన్నారు: ఓ దైవ ప్రవక్తా!(స) మక్కా వాసులను ఒత్తిడికి గురి చేయగల ప్రభావితుడైన వ్యక్తి హ(జ్రత్ ఉస్మాన్ బిన్ అప్ఫాన్ రజిను ఈ సేవ కొరకు నియమించాలని నా అభిప్రాయము. వారి తెగ బనూ ఉమయ్యాహ్ ప్రస్తుతం చాలా పలుకుబడి కలిగి వున్నది. మక్కావాసులు ఉస్మాన్‌కు వ్యతిరేకంగా ఎలాంటి దుస్సాహసానికి పాల్పడలేరు. ఉస్మాన్‌ను పంపినచో సఫలము లభించే అవకాశము ఎక్కువ వున్నది. హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అభిప్రాయమును మెచ్చుకున్నారు. అనంతరం మక్కాకు వెళ్ళి, ముస్లిముల శాంతియుత సంకల్పము, ఉమ్రాహ్ ఉద్దేశమును ఖురైష్‌లకు తెలుపాలని హ(జ్రత్ ఉస్మాన్ రజిను ఆదేశించారు. ఖురైష్ నాయకుల పేరిట హుజూర్ (స) ఒక ఉత్తరము సైతం వ్రాసి హ(జ్రత్ ఉస్మాన్ రజికు అందించారు. ఈ ఉత్తరములో హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రయాణ ఉద్దేశమును తెలియజేశారు. మా ఉద్దేశము ఒక రకమైన ప్రార్థన చేయుట మాత్రమే, శాంతియుత వాతావరణంలో ఉమ్రాహ్ చేసుకొని మేము తిరిగి వెళ్ళిపోతామని అందులో హుజూర్ (స) ఖురైష్‌లకు నమ్మకంను కలిగించారు. ఇంకా హ(జ్రత్ ఉస్మాన్ రజితో వారిట్లన్నారు: మక్కాలో వున్నటువంటి బలహీన ముస్లిములతో భేటి అగుటకు కూడ ప్రయత్నించి, వారికి ధైర్యము కలిగించుము. అల్లాహ్ తఆలా త్వరలోనే సఫల మార్గమును తెరుస్తాడు, కావున కాస్త సహనము పాటించగలరని చెప్పుము. ఈ సందేశము తీసుకొని హ(జ్రత్ ఉస్మాన్ రజి మక్కా చేరుకొని, తమ సమీప బంధువైన మరియు మక్కాలో ప్రధాన నాయకుడైన అబూసుఫ్యాన్‌తో భేటి అయిన తర్వాత మక్కా వాసుల ఒక బహిరంగ సమావేశములో పాల్గొన్నారు. ఆసమావేశములో హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను హ(జ్రత్ ఉస్మాన్ రజి చదివి వినిపించారు. దానిని ఖురైష్‌ల వివిధ నాయకులు విడివిడిగా కూడ చదివారు. అయినను ఈ సంవత్సరం ముస్లిములు మక్కాలో ప్రవేశించలేరనే విషయముపై అందరు మొండిగా భీష్మించి కూర్చొనిరి. హ(జ్రత్ ఉస్మాన్ చాలా పట్టుబట్టగా మీకు అధిక కోరిక వున్నచో మీరు వ్యక్తిగతంగా అల్లాహ్ గృహము ప్రదక్షిణ చేసుకొనుటకు మీకు అవకాశము ఇవ్వగలము, కాని ఇంతకంటే ఎక్కువ చేయలేమని హ(జ్రత్ ఉస్మాన్‌తో ఖురైష్‌లు చెప్పిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మీరు బయట నిలువరించగా నేను ప్రదక్షిణ చేయడం ఎలా సాధ్యమగును? అని హ(జ్రత్ ఉ స్మాన్ రజి బదులిచ్చిరి. కాని ఖురైష్‌లు ఏ విధంగాను ఒప్పుకోలేదు. కనుక నిరాశతో హ(జ్రత్ ఉస్మాన్ రజి తిరిగి వచ్చుటకు సన్నాహాలు చేసుకోసాగారు. ఈ సందర్భంగా మక్కాలోని కొందరు దుష్టులకు ఒక దురాలోచన కలిగినది. కనుక వారు హ(జ్రత్ ఉస్మాన్ రజి, వారి సహచరులను మక్కాలోనే అడ్డుకున్నారు. కాని మక్కా వాసులు హ(జ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చినారనే తప్పుడు వార్త ముస్లిముల వరకు చేరుకున్నది.

ఈ వార్త హుదైబియహ్‌కు చేరుకోగా ముస్లిములు తీవ్ర ఉద్రేకమునకు గురైనారు. ఎందుకనగా హ(జ్రత్ ఉస్మాన్ రజి హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లుడు కావడంతో పాటు గౌరవనీయ అనుచరులలో పరిగణింపబడేవారు. మక్కాకు వారు రజి ముసల్మానుల దూతగా వెళ్ళారు. కావున హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే ముస్లిములలో ప్రకటన చేసి వారిని ఒక బబూల్ వృక్షము నీడన సమావేశపర్చారు. అనుచరులందరు ప్రోగైన తర్వాత ఈ వార్తను తెలిపి వారిట్లనిరి. ఒకవేళ ఈ వార్త సరియైనచో అల్లాహ్ ప్రమాణముగా! ఉస్మాన్‌రజి ప్రతీకారము తీర్చుకోనంత వరకు మనము ఇక్కడి నుండి వెళ్ళము. అనంతరం అనుచరులతో ఇట్లన్నారు. రండి! ఇస్లామీయ బైఅత్ పద్ధతి ప్రకారము నా హస్తముపై తమ చేతులు పెట్టి ఇట్లు ప్రతిజ్ఞ చేయండి. మాలో ఎవరు వీపు చూపరు, తమ ప్రాణాలను ఫణంగా పెట్టును. కాని ఎట్టి పరిస్థితిలో తమ స్థావరమును వీడరు. ఈ ప్రకటన చేయబడగానే అనుచరులు ఒకరిపై మరొకరు పడునట్లు పరుగెత్తుకొని వచ్చిరి. బైఅత్ జరుగుతున్నప్పుడు హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఎడమ చెయ్యిని తమ కుడి చెయ్యిపై పెట్టి ఇది ఉస్మాన్ రజి చెయ్యి అని తెల్పుచూ "ఒకవేళ అతడు ఇక్కడ వున్నచో ఈ వ్యాపారములో అతడు వెనుక వుండేవాడు కాదు. కాని ఇప్పుడతడు అల్లాహ్, అతని ప్రవక్త పనిలో నిమగ్నమై వున్నాడు" అని అన్నారు.

ఈ బైఅత్ ఇస్లామీయ చరిత్రలో బైఅతె రిజ్వాన్ అనే నామముతో పేరుగాంచినది. అనగా ఈ బైఅత్‌లో ముస్లిములు అల్లాహ్ తఆలా సంపూర్ణ ప్రీతిని బహుమానముగా అందుకొనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ఈ బైఅత్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినది. అదిట్లు తెలిపెను.

لَقَدْ رَضِيَ اللّٰهُ عَنِ الْمُؤْمِنِيْنَ اِذْ يُبَايِعُوْنَكَ تَحْتَ الشَّجَرَةِ فَعَلِمَ مَا فِيْ قُلُوْبِهِمْ
فَاَنْزَلَ السَّكِيْنَةَ عَلَيْهِمْ وَاَثَابَهُمْ فَتْحًا قَرِيْبًا

అనగా విశ్వాసులు వృక్షము క్రింద నీతోభక్తి ప్రమాణము చేయునప్పుడు అల్లాహ్ వారి తో సంతోషపడెను. అతడు వారి హృదయ ములో వున్న దానిని (విశ్వాసమును) బాగుగా తెలిసి కొనెను. కనుక దాని ఫలితముగా అతడు వారి హృదయము లలో సంతృప్తిని అవతరింప జేసెను. వారికి సమీపములోనే కలుగు విజయము ను ప్రసాదించెను.

ఈ బైఅత్ సామాచారము ఖురైష్‌లకు చేరగా వారు భయభ్రాంతులకు గురైనారు. కావున వెంటనే హజ్రత్ ఉస్మాన్, వారి సహచరులను విడుదల చేయడమే కాకుండా తమ ప్రతినిధులను పంపి ఇప్పుడు ఏదో ఒక రకంగా ముస్లిములతో ఒప్పందము కుదుర్చుకోవాలని సూచించి పంపారు. ఆ ఒప్పందానికి నిబంధనలు ఈ విధముగా గలవు:

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు తమ అనుచరులు ఈ సంవత్సరం తప్పక తిరిగి పోవాలని, వచ్చే సంవత్సరం వచ్చి ఉమ్రాహ్ చేసుకోవచ్చును. కాని ఒరలో పెట్టుకున్న ఖడ్గాలు కాకుండ మరేలాంటి ఆయుధాలు తమ వెంట తీసుకరాకూడదు. మక్కాలో మూడు రోజుల కంటే ఎక్కువ బస చేయకూడదు.

ఏ వ్యక్తి అయినా మక్కా నుండి మదీనాకు చేరుకున్నచో అతడు ముసల్మానుడే అయినను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి శరణు ఇవ్వకుండా అతణ్ణి మక్కాకు తిరిగి పంపవలెను. కాని ఒక ముస్లిం మదీనాను వీడి మక్కాకు చేరుకున్నచో అతణ్ణి తిరిగి పంపవలసిన అవసరం లేదు. అరబ్ తెగలలో ఇష్టమున్న తెగ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్షమున చేరవచ్చును. ఇష్టమున్న తెగ మక్కా వారి పక్షమున చేరువచ్చును. ఈ ఒప్పందము ప్రస్తుతం 10 సవంత్సరముల వరకుండును. ఈ కాలములో ఖురైష్‌లు-ముస్లిములు పరస్పరం యుద్ధము చేయరాదు.

హజ్రత్ ఉస్మాన్ రజి ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్‌షాఅల్లాహ్.

ఇప్పుడు కూడ నేను దుఆల గురించి సూచించదలచితిని. పాకిస్తాన్ పరిస్థితుల కొరకు ప్రత్యేకంగా దుఆ చేయండి. ఇంటి ప్రహారీలో సైతం ఇప్పుడు సురక్షితంగా లేరు. తమ గృహములలో కూడ సురక్షితంగా లేరు. మౌల్వీ చెప్పిన ప్రతి చోట పోలీసులు చేరుకుంటున్నారు. మా సానుభూతి మీకు తోడుగా వున్నది. కాని మాపై తీవ్రమైన ఒత్తిడి చేయబడుతుంది. మా అధికారులు చెప్పిన విధంగా మేము చేయవలసి వస్తుందని కొందరు ధర్మాత్ములైన పోలీసులు అంటున్నారు. ఇటువంటి దుష్ట స్వభావికులైన అధికారుల నుండి మనకు అల్లాహ్ తఆలా విముక్తి కల్పించుగాక! దేశమునకు మోక్షము ప్రసాదించుగాక! తమ మాతృదేశములో ప్రతి అహ్మదీ ప్రతి చోట సురక్షితంగా వుండుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

ప్రత్యేకంగా దుఆలు చేయండి. ఈ దుఆలు ఇలా కొనసాగినచో విరోధుల అంతము భయంకరంగా వుండునట్లు మనము చూడగలము. ఇన్‌షాఅల్లాహ్. దుఆలకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! వాటిని ఆమోదించుగాక!

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |